క్లుప్తంగా

21న జాబ్ మేళా

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రగతి డిగ్రీ కళాశాలలో ఈ నెల 21న అపోలో ఫార్మసీ కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం. ఫార్మసీ, బీ. ఫార్మాసీ, డీ. ఫార్మసీ, డిగ్రీ, ఇంటర్, 10 వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు జాబ్ మేళాకు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

భువనగిరి : కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సూరేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎండీ గులాం రసూల్, ప్రధాన కార్యదర్శిగా చెమడాల రామకృష్ణ, ఆకుతోటబావి తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా కేతావత్ ఉమ్లానాయక్, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ నరేష్, పచ్చర్ల బోడుతండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా బానోతు నరసింహ, కార్యదర్శిగా లచ్చిరాం, రెడ్డినాయక్‌తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా భూక్య రఘు, ప్రధాన కార్యదర్శి భూక్య సక్రు, వడాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ముద్దసాని ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా కోట మల్లికార్జున్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వెంకటేశం, కృష్ణ, పాశం శివానంద్, శంకర్‌బాబు, ఆదినారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శోభకృత్ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

భువనగిరి : పట్టణంలోని రెడ్డివాడలో గల శ్రీ భవానీ రామలింగేశ్వరాలయంలో జిల్లా బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం శోభ కృత్ నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల విశ్వేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, జిల్లా అధ్యక్షుడు ఆకవరం రమేష్, ప్రధాన కార్యదర్శి దానం రామేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కోశాధికారి చకిలం సురేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రజలు ఆదరించాలి



బేబిఫీడింగ్ గదిని ప్రారంభిస్తున్న డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎం.వెంకటమ్మ

చౌటుప్పల్ : ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని నార్కట్‌పల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎం. వెంకటమ్మ అన్నారు. ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో బాలాజీ షాపింగ్ మాల్ సహకారంతో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ గది, దివీస్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ అనిల్‌కుమార్, యాసీన్, రసూల్, రామచంద్రం, శ్రీనివాస్ ఉన్నారు.

వధువు అక్క మృతి.. ఆగిన పెళ్లి

మోత్కూరు/అడ్డగూడూరు : రోడ్డు ప్రమాదంలో వధువు అక్క మృతి చెందడంతో ఓ పెళ్లి ఆగిపోయింది. వివరాల్లోకి వెళ్తే.. అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామానికి చెందిన మందుల ఏసోబు రెండో కూతురు వసంతకు అర్వపల్లి మండలం కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన యువకుడితో ఈ నెల 18న (ఆదివారం) వివాహం జరగాల్సి ఉంది. పెళ్లి పనుల్లో భాగంగా పెళ్లి కూతురు అక్క గుడిపాటి విజయ (32) తన బాబాయి కుమారుడు విజయ్‌తో కలిసి గురువారం మోత్కూరుకు వచ్చి పెళ్లి సామగ్రి తీసుకుంది. అనంతరం ఇద్దరు బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరారు. దురదృష్టవశాత్తు మోత్కూరు మండలం కొండగడప, పాటిమట్ల గ్రామాల మధ్యన వెనుక వైపు నుంచి వచ్చిన డీసీఎం బైక్‌ను ఢీకొట్టడంతో విజయ అక్కడికక్కడే మృతి చెందింది. రోడ్డు ప్రమాదంలో వధువు అక్క అక్కడికక్కడే మృతి చెందడంతో రెండు రోజుల్లో జరగాల్సిన పెళ్లి ఆగిపోయింది. శుక్రవారం విజయ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. పెళ్లి కూతురుకు తల్లి లేకపోవడంతో అక్క విజయ ముందుండి అన్ని ఏర్పాట్లు చూసుకుంటుందని ఇలా జరగడం బాధకరమని పలువురు కంటతడి పెట్టుకున్నారు

కొనసాగుతున్న నిరసన దీక్ష



దీక్షలో లప్యానాయక్ తండా వాసులు

యాదగిరిగుట్ట రూరల్ : బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న లప్యానాయక్ తండా వాసులు చేపట్టిన నిరసన దీక్ష శుక్రవారం కొనసాగింది. దాతర్‌పల్లి గ్రామంలోని 294 సర్వే నెంబర్‌లో లే అవుట్ చేసి పునరావాసాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ పాల్గొన్నారు.

కడమంచి వస్తాద్ దంపతులకు సన్మానం

మోత్కూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జన విజ్ఞాన వేదిక, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో దాచారం మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్, ఎల్లమ్మ దంపతులను శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు భాస్కరాచారి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

అధ్వానంగా పల్లెగూడెం రోడ్డు



కంకర తేలిన పడమటిసోమారం - పల్లెగూడెం రోడ్డు

- కంకరతేలి గుంతలమయంగా మారిన రహదారి
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- బీటీ రోడ్డు వేయాలని వేడుకోలు

బీబీనగర్: మండలంలోని పల్లెగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. పల్లెగూడెం గ్రామానికి వెళ్లేందుకు పడమటిసోమారం గ్రామం మీదుగా కంకరరోడ్డు, రుద్రవెల్లి గ్రామం మీదుగా మట్టి రోడ్డు ఉంది. అయితే పడమటిసోమారం గ్రామం మీదుగా ఉన్న కంకరరోడ్డు గుండా ఆ గ్రామ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కానీ ఈ రోడ్డు కాస్తా గతేడాది కురిసిన వర్షాలకు కంకర తేలి గుంతలమయంగా మారింది. కనీసం నడిచేందుకు కూడా వీలులేని దుస్థితి ఉంది. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించేందుకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

లారీల రాకపోకలతో..

ఈ రోడ్డు మార్గంలో డాంబర్ ప్లాంట్‌లు, పరిశ్రమలు ఉండడంతో నిత్యం లారీల రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ఈ రోడ్డంతా కంకర తేలి అధ్వానంగా తయారైంది. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బీటీరోడ్డు వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

బీటీరోడ్డు వేయాలి



మా గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు. పడమటిసోమా రం నుంచి వచ్చే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. రుద్రవెల్లి నుంచి పల్లెగూడెం వరకు ట్రాక్టర్లతో మట్టిని పోయించి రోడ్డును బాగు చేసుకున్నాం.

– భారతమ్మ సంజీవరెడ్డి, సర్పంచ్, పల్లెగూడెం

ఇబ్బందులు పడుతున్నాం



బీబీనగర్ నుంచి పల్లెగూడెం వెళ్లడానికి పడమటి సోమారం మీదుగా ఉన్న కంకర రోడ్డు గుండానే రాకపోకలు సాగిస్తాం. ఈ రోడ్డు గుండా నిత్యం టిప్పర్ లారీలు తిరుగుతుండడంతో రోడ్డంతా కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ రోడ్డు గుండా వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

– సామల ప్రవీణ్‌రెడ్డి, పల్లెగూడెం

వైభవంగా కల్యాణ మహోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ ఆంధోల్ మైసమ్మ దేవాలయం తరుపున ఈఓ చిట్టెడి వెంకట్‌రెడ్డి స్వామివారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, ఆలయ అధ్యక్షుడు సుర్కంటి మహేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పాశం సంజయ్‌బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఆకుల శ్రీకాంత్, ఉష్కాగుల రమేష్, భాస్కర్, కనకారెడ్డి, సుర్వి ఆంజనేయులు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తిరుమలనాథస్వామి గరుడ సేవ



ఉత్సవ మూర్తులకు గరుడ సేవ నిర్వహిస్తున్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం కొనసాగాయి. ఇందులో భాగంగా క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామికి ఆకు పూజ చేశారు. రాత్రి స్వామి వారి ఉత్సవ మూర్తులకు గరుడ సేవను నిర్వహించారు. ఆలయ అర్చకులు కాందూరి లక్ష్మీనరసింహ చార్యులు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్,అభివృద్ధి కమిటీ నిర్వాకురాలు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, రంగా రామాగౌడ్, గుల్లని మహేష్, జమాలొద్దిన్,బుడిద రమేష్ గౌడ్, సాయి కుమార్ గౌడ్, సుధాకర్ రెడ్డి, పాండు, శెట్టి గౌడ్ పాల్గొన్నారు.

వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర



మాట్లాడుతున్న కోటంరాజు

భువనగిరిటౌన్ : వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్లకు కొమ్ముగాస్తూ దేశీయ వ్యవసాయ రంగాన్ని తాకట్టు పెట్టి రైతాంగ భవితవ్యాన్ని మోదీ సర్కార్ తాకట్టు పెడుతుందని విమర్శించారు. వచ్చే నెల 5న ఢిల్లీలో నిర్వహించనున్న కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, బాలరాజు, మల్లేశం, చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : వచ్చే నెల 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శ రత్నాకరం కోటంరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన భవన నిర్మాణ కార్మికుల యూనియన్ జిల్లా కమిటీ సమవేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సోములు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, నర్సింహ, వెంకటేశం, జహంగీర్, శ్రీనివాస్, మారయ్య ఉన్నారు.

బీజేపీ, టీపీయూఎస్ నాయకుల సంబరాలు



భువనగిరి : స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న బీజేపీ నాయకులు

భువనగిరి : హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీపీయూఎస్ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక వినాయక చౌరస్తా వద్ద బాణసంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, జనన్మోహన్‌రెడ్డి, ఉమాశంకర్‌రావు,జనగాం నర్సింహ్మాచారి, శ్రీశైలం, బలరాం, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మహబూబ్ నగర్, రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాల్లో టీపీయూఎస్ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం టీపీయూఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నెం నరేందర్ రెడ్డి, వత్నాల కుమార్, బాల శంకర్, స్వామి,వెంకట్ రెడ్డి, జాల నవీన్, పాండు, నవీన్, ప్రవీణ్,రవీందర్ రెడ్డి,శ్రావణ్ కుమార్,సుధారాణి పాల్గొన్నారు.

మోత్కూరు : మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏవీఎన్ రెడ్డి విజయం సాధించడం పట్ల బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు బయ్యని రాజు, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. వారి వెంట రైల్వే బోర్డు మెంబర్ కె.నాగార్జున్‌రెడ్డి, చంద్రశేఖర్, సోమయ్య, సజ్జనం మనోహర్, అంజయ్య, ఆరె శ్రీను, రాము, తిరుమలేష్, మల్లేషం, శ్రీకాంత్‌రెడ్డి, మాశిరెడ్డి, అనిల్, హరీష్, సతీష్ తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



భువనగిరిటౌన్: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

యాదగిరిగుట్ట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని 10వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం సందర్శించారు. అంతకు ముందు మెడికల్ ఆఫీసర్ వంశీకృష్ణ, ఆశా, ఏఎన్ఎంలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్, కౌన్సిలర్ ఆవుల మమత సాయి, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, రైతు బంధు జిల్లా డైరెక్టర్ మిట్ట వెంకటయ్యగౌడ్, సదా ప్రవీణ్, రాంపల్లి రజినికాంత్, లకాన్‌జీ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 11వ వార్డులోని చేనేత డై హౌజ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ కుడికాల అఖిల బలరాంతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు గుండు మధు, మోటె రజిత రాజు, దేవరాయ కుమార్, డాక్టర్ ఉమారాణి, క్యాంపుకోఆర్డినేటర్ లక్ష్మణ్, అప్టోమెట్రిషియన్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ ఉప్పు ప్రకాష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తిని మహేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, కో ఆప్షన్ సభ్యుడు నీల మహేశ్వరీ, వైద్యాధికారి డాక్టర్ అశ్విని, కంటి వెలుగు క్యాంపు వైద్యాధికారి డాక్టర్ చందాశ్విని తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని బొడ్డుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రవీణ్, సర్పంచ్ వెంపల్లి రజితనర్సిరెడ్డి, చిర్రగూడూర్ సర్పంచ్ పరమేష్ గౌడ్, బాలెంల నరేందర్, శ్రీరాముల ప్రదీప్‌బాబు, భరత్, ఆశ వర్కర్లు సంజీవ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 9వ వార్డులో శుక్రవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కాటంరాజు, తదితరులు ఉన్నారు.

సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ ముందంజ



మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

భువనగిరి : సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ ముందంజలో ఉంటుందని రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి గవర్నర్ అఫీసియల్ విజిట్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ శివారులోని వివేరా హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ గవర్నర్ జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి నర్సింగ్‌రావు, డాక్టర్ తిరునగరి రంగయ్య, శెట్టి బాలయ్య యాదవ్, దిడ్డి బాలాజీ, నిమ్మయ్య, చెన్న లక్ష్మణ్, ఎన్నిక అధ్యక్షుడు డాక్టర్ రఘువెంకట సురేష్ కుమార్, ఆగేశ్వర్ రావు, పడమటి జగన్మోహన్‌రెడ్డి, సీడబ్లూసీ చైర్మన్ బండారు జయశ్రీ పాల్గొన్నారు.

నేడు ఇళ్ల జాబితా ప్రదర్శన

భువనగిరిటౌన్ : పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూం జాబితాను శనివారం ప్రదర్శించనున్నారు. 444 ఇళ్ల కోసం మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డుల నుంచి 3,593 మంది దరఖాస్తు చేసుకున్నారు.

జాబితాలు ప్రదర్శించనున్న ప్రాంతాలు

రాయగిరి పంచాయతీ కార్యాలయం వద్ద 2,3,4 వార్డులు, హన్మాన్‌వాడ కమ్యూనిటీ హాల్ వద్ద 5,6,7, ప్రెసిడెన్సీ హైస్కూల్ మాటూరి బస్తీ 18,19,35, అర్బన్ కాలనీ ఎస్ఆర్‌కే ఫంక్షన్ హాల్ గంజ్ ఏరియా 1,15,16, ప్రగతినగర్ ట్యాంకు 12,13,29, శివమఠం, దోభీవాడ 21,23,24, ఇండోర్ స్టేడియం తారకరామానగర్ 30,31,32, విశ్రాంతి ఉద్యోగుల భవనం 10,25,26, గ్రంథాలయ భవనం మీనానగర్ 20,27,28, బ్రహ్మంగారి దేవాలయం నల్లగొండ చౌరస్తా 8,9,22, పాత గ్రామ పంచాయతీ కార్యాలయం హుస్సేనాబాద్ 14, పాత గ్రామ పంచాయతీ కార్యాలయం బొమ్మాయిపల్లి వద్ద 11వ వార్డుకు సంబంధించి జాబితాలను ప్రదర్శించనున్నారు. ఈ మేరకు అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మంచినీటి క్యాన్ల పంపిణీ



మంచినీటి క్యాన్లను పంపిణీ చేస్తున్న బీర్ల అయిలయ్య, నాయకులు

తుర్కపల్లి: మండలంలోని ధర్మారం, రామోజీనాయక్‌తండ, గొల్లగూడెం గ్రామాల ప్రజలకు శుక్రవారం బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య మంచినీటి క్యాన్లను పంపిణీ చేశారు. బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, కానుగంటి శ్రీనివాస్, ప్రతిభా రాజేశ్‌నాయక్, సర్పంచ్‌లు బిచ్చునాయక్, చాడ భాస్కర్‌రెడ్డి, రఘు, వెంకటేశ్‌గౌడ్, బాలకృష్ణ, శ్రీశైలం, పట్టునాయక్ పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి

మోత్కూరు : టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ప్రశ్నా పత్రాల లీకేజీపై సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పేపర్ల లీక్ అవ్వడంతో నిరుద్యోగులు మానసిక ఆందోళనకు గురవ్వాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సమావేశంలో కొంపెల్లి ముత్తమ్మ, చంద్రయ్య, గంగయ్య తదితరులు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులను తొలగించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు మందుగుల బాలకృష్ణ డిమాండ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

వలిగొండ : మండలంలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన ఉలిపే శిరీషకు రూ. 80 వేలు, జెట్ట నర్సింహకు రూ. 28 వేలు చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లేశం, నర్సింహ, బాలేశ్వర్, పార్వతమ్మ, భాస్కర్, లింగస్వామి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన పాశం కల్పన, బొంగు సోమయ్య, గుండాల గ్రామానికి చెందిన మాదరబోయిన మల్లమ్మకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, గిరికత్తుల శ్రీనివాస్, ఎండీ.షర్ఫొద్దిన్, అంజిరెడ్డి, రాంమల్లు , ఎంపీటీసీ శ్రీశైలం ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో భక్తాంజనేయ స్వామి, గణపతి, నాగ దేవత, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలను శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, బీసు రవి, బాలగాని శ్రీనివాస్, మన్నె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

రాజాపేట : మండలంలోని పాముకుంట గ్రామంలోని రైతువేదికలో ఏఓ మాధవి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్ల కర్ణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎడ్ల నరేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ పాండరి, హెచ్‌ఓ సైదులు, ఏఈఓ అంజయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏఓ మాధవి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భూదాన్‌పోచంపల్లి : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాంలింగంపల్లి గ్రామానికి చెందిన రమావత్ కీర్తి అనే చిన్నారికి గుండె ఆపరేషన్ నిమిత్తం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 8.50 లక్షల సీఎంసీఓ రెఫరల్ కార్డును, గుగులోతు సుగుణమ్మకు మంజూరైన రూ.36వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ రాములు నాయక్, దొడ్డి అలివేలు, ఎంపీటీసీ యాదగిరి, నోముల మాధవరెడ్డి, ఉపసర్పంచ్ మండల నర్సింహ, మైల మల్లేశ్, మండల నర్సింహ, రమావత్ రాజు, పెద్దిరెడ్డి యాదగిరి పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

మోత్కూరు : రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని రైల్వే బోర్డు మెంబర్ కె.నాగార్జున్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బయ్యని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తున్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్రం పరువు తీస్తుందన్నారు. బీఆర్‌ఎస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు రాజు ఉన్నారు.

పలువురికి ఆర్థికసాయం

భువనగిరి : మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలకు రూ. 4 వేల చొప్పున డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సమకూర్చిన నగదును శుక్రవారం స్థానిక నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి తంగళ్లపల్లి రవికుమార్, ధర్మారెడ్డి, వెంకటేష్, అంజయ్య, బాల నర్సింహ, మల్లేష్, ఎల్లారెడ్డి, బాలరాజ్, సుధాకర్ పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

రాజాపేట : సాంఘీక సంక్షేమ గిరిజన, వెనుకబడిన తరగతుల మైనారిటీ, సాధారణ సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్లు రాజాపేట పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆయూష్ కిట్ల పంపిణీ

ఆలేరు రూరల్: పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆయూష్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా బాలికలకు ఆరోగ్య అవగాహనలపై పలు సూచనలు చేశారు. ఆయూష్ కిట్ల ఈ కార్యక్రమంలో ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ లింగరాజు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదల నగేష్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర, కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ గౌస్, పల్లె సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతోత్సవంలో భాగస్వాములు కావాలి

మోత్కూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతోత్సవంలో మహిళలు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ చెన్నోజ్ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛత యాత్ర పేరిట మున్సిపాలిటీ వ్యాప్తంగా ఈ నెల 29న ర్యాలీలు నిర్వహించనునున్నట్లు తెలిపారు. స్వచ్ఛతోత్సవం కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

నేడు స్వచ్ఛభారత్ మిషన్‌పై అవగాహన సదస్సు

ఆత్మకూరు(ఎం): మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛభారత్ మిషన్‌పై అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి. యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు సకాలంలో హాజరు కావాలన్నారు. అనంతరం ఫీల్డ్ విజిట్ ఉంటుందని తెలిపారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

చౌటుప్పల్ : ట్రాఫిక్ నిబంధనలు నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఎస్సై సీత పాండు అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు లేని, నెంబర్ ప్లేట్లు సరిగా లేని 25 ద్విచక్రవాహనాలను పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. వాహనదారులు వాహనానికి సంబంధించి ధృవీకరణ పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

బొమ్మలరామారం : బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ నియంత పాలనకు రోజులు చెల్లాయన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగారామాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి సుభాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి, నాయకులు గూడూరు సుదర్శన్ రెడ్డి, దయ్యాల కుమార స్వామి, భాస్కర్,పరిద మహేష్, గాంధీ నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.మురళీధర్, ఉపాధ్యాయులు అశోక్, జబీనా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో శుక్రవారం ఆయూష్ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాలయం ప్రత్యేకాధికారి శివరంజని తదితరులు పాల్గొన్నారు.